మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 25 - జూన్ - 2026 : పేజీలు 8

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**ధర్మవరం అర్బన్, జూన్ 24, మనంన్యూస్ :** అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలవడమే ప్రతి ప్రజాప్రతినిధి ధర్మమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

మిగతా 2లో

## కోటా సత్యంకు చిందనూరు పరామర్శ



**అనంతపురం జూన్ 24 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య పొలిటికల్ కమిటీ చైర్మన్ మాజీ పుడా చైర్మన్ కోటా సత్యనారాయణసతీమణి కోటా రాజేశ్వరమ్మ మృతి కోటా సత్యనారాయణ కుటుంబానికి తీరని లోటు అని రాష్ట్ర ఆర్యవైశ్య పొలిటికల్ నాయకులు, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు, బిజెపి రాష్ట్రనాయకులుపోతుల సురేష్ అన్నారు. పుట్టపర్తిలోకోటా సత్యనారాయణ కుటుంబాన్ని బుధవారం బహుజన్ సమాజ్ పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు, బిజెపి రాష్ట్ర నాయకులు పోతుల సురేష్, మరియు వారి అల్లుడు పోతుల మనోజ్ పరామర్శిచారు.

## కొత్తచెరువులో నూతన డీఈఓ కార్యాలయం ప్రారంభం

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం



**కొత్తచెరువు, జూన్ 24 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా విద్యా పరిపాలనలో కీలక మైలురాయిగా కొత్తచెరువులో నూతన జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) కార్యాలయం బుధవారం ప్రారంభమైంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిబ్బన్ కట్‌చేసి, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యాలయాన్ని ప్రారంభిం చారు. అనంతరం కార్యాలయాన్ని పరిశీలించి అధికారులతో మాటాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, విద్యా శాఖ సేవలను ప్రజలకు మరియు ఉపాధ్యాయులకు చేరువ చేయడానికి ఈ నూతన డీఈఓ కార్యాలయం దోహదపడుతుందని తెలి పారు. విద్యా సంబంధిత పరిపాలనా పనులు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ కేంద్రంలో డీఈఓ కార్యాలయం ఏర్పాటవడం విద్యారంగ అభివృద్ధికి శుభపరిణామమని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అవసరమైన సేవలను త్వరితగతిన పొందగలరని తెలిపారు. కార్యక్రమం

మిగతా 2లో



## భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెంచాలి



- పెండింగ్ మ్యుటేషన్లు, రెవెన్యూ దరఖాస్తులు గడువులోగా పరిష్కరించాలి
- భూ రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలి
- సిసిఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, జూన్ 24 మనంన్యూస్ :** భూ రికార్డుల నిర్వహణను మరింత పారదర్శకంగా నిర్వహిస్తూ, పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లు, రెవెన్యూ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్వహించిన సిసిఎల్ఏ (చీఫ్ కమీషనర్ అఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ )వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న భూ సర్వే పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సర్వేలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు జాప్యం లేని సేవలు అందించాలని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.జిల్లాలో నిర్దేశించిన గ్రామాల్లో భూ రీసర్వే ప్రక్రియను పక్కాగా పూర్తి చేసి, ఆధునిక సాంకేతికతతో ఖచ్చితమైన సర్వే నిర్వహించాలని తెలిపారు. రీసర్వే పూర్తయిన వెంటనే అర్హులైన భూ యజమానులకు 100 శాతం పట్టాదారు పాస్ పుస్తకాలు ముద్రించి పంపిణీ చేయాలని ఆదేశించారు.రైతుల నుంచి వచ్చే సరిహద్దు వివాదాలు, మ్యుటేషన్లు, ఇతర ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే సిబ్బంది రోజువారీ ప్రగతిని సమీక్షిస్తూ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.వర్షపు నీటిని సద్వినియోగం చేసుకుని భూగర్భ జలాల పెంపు కోసం చెరువులు, కుంటల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు, సాగునీటి కొరత రాకుండా చెరువుల్లోకి నీరు చేరే వాగులు, నల్లాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని సూచించారు.నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం

మిగతా 2లో



## సాగు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



- సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో రైతులకు అన్యాయం
- రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ వైసీపీ నాయకులు ఆందోళనలు

**కదిరి జూన్ 24 మనం న్యూస్:** ఎన్ పి కుంట మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం వల్ల ఆ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి సమన్వయకర్త బిఏస్ మక్బూల్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కదిరి మాజీ శాసనసభ్యులు అత్తార్ చాంద్ బాషా , పూల శ్రీనివాసుల రెడ్డి లు మాట్లాడుతూఎన్ పీ కుంట మండలంలో సోలార్ ప్రాజెక్ట్ వ్యతిరేకంగా రైతుల నుంచి బలవంతంగా భూసేకరణ చేయడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాసే విధంగా వ్యవహరిస్తుందని రైతులు సాగు చేసుకుంటున్న భూములను

మిగతా 2లో



## సాగు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

బలవంతంగా లాక్కోవడం ఎవరి అబ్బ సొమ్మని వారు ఆరోపించారు. ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కా స్తున్న కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. కదిరి నియోజకవర్గం లోని కదిరి వైస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో సోలార్ ప్రాజెక్టు వ్యతిరేకంగా వెలిచెలమల, మర్రి కొమ్మ దీన్నే, గౌకనపల్లి,ధనియానాన్ చెరువు, పరిసర ప్రాంత వందల మంది గ్రామ రైతులు వ్యవసాయంపైనే ఆధార పడి జీవిస్తున్నారన్నారు. రైతులు జీవనా ధారంగాభూములు సాగుచేసుకుంటూ ఉపాధి పొందుతున్నారన్నారు. ఏడాదికి మూడు పంటలు పండే భూములు, మాకు ఉపాధి కలిగించే భూములని ప్రభుత్వం ప్రయివేట్ కంపెనీలకు దారదత్తం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వారు స్థానిక రైతులు, వైస్సార్సీపీ నాయకుల తో కలిసి స్థానిక తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎంపీ కుంట మండల కేంద్రంలో రోడ్డుపైబైఠాయించి పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టి నిరసన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో సమన్వయకర్త బి ఎస్ మక్బూల్ తోపాటుకదిరి మాజీ శాసనసభ్యులు మాజీ ప్రభుత్వ విప్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ అత్తార్ చాంద్ బాషా రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులు రెడ్డి మండల కన్వీనర్ రంగారెడ్డి వైసిపి నాయకులు జగదీశ్వర్ రెడ్డి , ఎన్ పి కుంట మండలం నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పిటిసి, మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.22,66,169 విలువైన చెక్కులను మంత్రి స్వయంగా అందజేశారు. అనారోగ్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం పెద్ద ఊరటగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీల ద్వారా మొత్తం 950 మంది లబ్ధిదారులకు రూ.9.89 కోట్లకు పైగా వైద్య సహాయం అందించినట్లు మంత్రి తెలిపారు. అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేరేలా నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.ప్రజల ఆరోగ్య అవసరాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, చికిత్స కారణంగా ఎవ్వరూ ఆర్థికంగా వెనుకబడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే స్పందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమన్వయంగా ముందుకు సాగుతున్నాయని ఆయన అన్నారు. అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, పట్టణమండల అధ్యక్షులు జింక చంద్ర, గొట్లూరు చంద్ర, ఆకులేటి భాస్కర్, రాము, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోటి సుధా, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్, కొంక నాగార్జున, అంబటి సతీశ్, భక్తవత్సలం నాయుడు, పూలకుంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తచెరువులో నూతన డీఈఓ కార్యాలయం ప్రారంభం

అనంతరం కార్యాలయ ఆవరణలోకలెక్టర్,ఎమ్మెల్యే, మాజీ మంత్రి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కార్యాలయ పరిసరాలను పచ్చదనంతో తీర్చిదిద్దాలని అధికారులకు సూచిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి క్రిస్టప్ప, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు



## జనసేన నిర్మాణ సమాచార సేకరణ కమిటీ సభ్యునిగా గంజికుంట రామకృష్ణ






**నార్పల జూన్ 24 మనం న్యూస్:** జనసేన పార్టీ అనంతపురం పార్లమెంట్ నిర్మాణ సారథుల కమిటీ లో జనసేన పార్టీ నార్పల జనసేన పార్ట్ మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ సాధక్ రిప్రజెంటివ్ గా నియమితులయ్యారు .ఈరోజు జనసేన అధినేతి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ కొణెదల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసి, జనసైనికుల నుంచే భవిష్యత్ నాయకత్వాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వీయ పర్యవేక్షణలో "జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలను" నియ మిస్తున్నాను అంటూ ట్వీట్ చేసారు . ఈ కమిటీలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక సీనియర్ పరిశీలకులు,పార్టీ పట్ల నిబద్ధత, స్థానిక అంశాలపైఅవగాహన కలిగిన ముగ్గురు సీనియర్ నాయకులు నిలకడగా ప్రతి సంవత్సరం సభ్యత్వ నమోదులో పాల్గొన్న ముగ్గురు సాధక్స్ ప్రతిఅసెంబ్లీ నియోజకవర్గం నుండి కనీసం ముగ్గురు సాధక్స్ మొత్తం 28 మంది నాయకులు, సాధక్స్ తో "జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ" ఏర్పాటు చేసారు . వీరికి సహకారం అందించేందుకు పార్టీ కేంద్ర కార్యాలయం తరపున ఐదుగురు సహాయక సిబ్బందిని కూడా నియమించారు . ఈ సందర్భం గా గంజికుంట రామకృష్ణ మాట్లాడుతూ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ న మీద నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతకు అప్పగించినందుకు ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు .అలాగే జిల్లా అధ్యక్షుడు శ్రీ టిసి వరుణ్ , నియోజక వర్గ ఇంచార్జి సాకే మురళీకృష్ణ కు జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపాడు . ఈ కమిటీ 2014 నుండి జనసేన జెండాను మోస్తున్న జనసైనికులను నాయకులుగా తీర్చిదిద్దేలా పార్టీ నిర్మాణం, పార్ల మెంట్ నుండి గ్రామ స్థాయి వరకు, అలాగే వివిధ విభాగాలలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారికి, వారి ఆసక్తికి తగిన విధంగా బాధ్యతలు,సేకరించిన సమాచారాన్ని పరిశీలించిన అనంతరం పార్టీ బాధ్యతల కేటాయింపుపై తుది నిర్ణయం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో తీసుకోబడుతుంది.జనసైనికులలోని నాయకత్వ లక్షణాలు, నైపుణ్యం, అంకితభావాన్ని గుర్తించి వారికి నాయకత్వ అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు .

## భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెంచాలి

కూడాకీలకమని,జలవనరులపరిరక్షణప్రతిఒక్కరిబాధ్యతఅనిజాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.ఈవీడియోకాన్ఫరెన్స్‌లో ఎస్‌డీసీవిజయకుమారి,జిల్లా సర్వే అధికారివిజయశాంతి,ఏఓసక్సేనా,రెవెన్యూఅధికారులు,సర్వేసిబ్బంది పాల్గొన్నారు

## ఆర్టీసీ ఉద్యోగికి పదోన్నతి



**కదిరి రూరల్ జూన్ 24 మనం న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బాలరాజుకు పదోన్నతి కల్పించి పుట్టపర్తి ఆర్టీసీ డిపోకు బదిలీ చేసినట్లు హరిమోహన్ తెలిపారు. ఈనెల 30నపదవీ విరమణ పొందుతున్న బాలరాజుకు పదోన్నతి రావడంతో ఆర్టీసీ అధికారులు కార్మికులు హర్షం వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. పదవి విరమణ కు ముందు పదోన్నతి రావడంతో బాలరాజు కు తన తోటి కార్మికులు అధికారులు హర్షం వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు.వయో రీత్యా పదవీ విరమణ గావిస్తున్న జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం,పుట్టపర్తి డిపో నందు స్టాల్స్ టెండర్లు, ఔట్ సోర్సింగ్ నియామకాల పనులను పర్యవేక్షించుచున్న జూనియర్ అసిస్టెంట్ బాలరాజు బుధవారం సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించి, పులివెందుల డిపో కు పోస్టింగ్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.. గత ఐదు సంవత్సరములుగా పుట్టపర్తి కేంద్ర కార్యాలయం లో సమర్థవంతముగా ప్రజారవాణా అధికారి మధుసూదన్ అధ్వర్యం లో పనిచేసి, శ్రీ సత్యసాయి జిల్లాలో 40 శాతము వున్నా స్టాల్స్ లను 95 శాతం నకు పెంచి, కమర్షియల్ ఆదాయం ను గణనీయంగా పెంచిన ఘనత ఆయనకి దక్కుతుందన్నారు. బాలరాజు రిటైర్మెంట్ కు 6 రోజుల ముందు పదోన్నతి రావడము పట్ల కదిరి డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ నాయకులు హరిమోహన్, ఎన్.వి.రమణ, బైరిశెట్టి, అశ్వర్యమయ్య, శ్రీనివాసులు, లక్ష్మీపతి, అంజనేయులు, సురేంద్ర, రిటైర్డు ఉద్యోగుల సంఘము నాయకులు బాష, సురేంద్ర రెడ్డి, అబ్బాస్, ఓబులేసు, నరశింగరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటింటికి కుళాయి పథకం భూమి పూజ కోసం స్థలం పరిశీ లించిన టీడీపీ నాయలులు, జిందాల్ ప్రతినిధులు

**కళ్యాణదుర్గం జూన్ 24 మనంన్యూస్** : మున్సిపాలిటీలోని సమగ్ర మంచి నీటి పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి వేయించి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు 179 కోట్లరూపాయలతో పీఏబీఆర్ డ్యామ్‌నుంచి పైప్ లైన్ వేసిఅందించేందుకు శుక్రవారంరోజున భూమిపూజచేయనున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబునేడు టీడీపీనాయకులు గోపి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్‌మాజీ మున్సిపల్ చైర్మన్అబ్దుల్‌రహిమాన్,పట్టణపార్టీ అధ్యక్షులు మాదినేనిమురళి,జనసేనఇంచార్జ్‌బాల్యంరాజేష్,కార్తిక్,అనిల్,ఆకుల రహిమాన్,ఇస్మాయిల్,వెంకటేషులు,దొణస్వామి,ఉమేష్‌గౌడ, మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ భార్గవ్, జిందాల్ ప్రతినిధులు భూమిపూజ స్థలాన్ని పరిశీలించారు.



## గణేష్ సింగ్‌పై వచ్చిన ఆరోపణలు నిరాధారం

### – మేస్త్రీ గణేష్ సింగ్‌కు సంఘీభావం ప్రకటించిన 70 మంది పంచాయతీ సిబ్బంది



**గోరంట్ల, జూన్ 24 మనం న్యూస్** : గోరంట్ల గ్రామ పంచాయతీలో మేస్త్రీగా పనిచేస్తున్న ఆర్. గణేష్ సింగ్‌పై ఇటీవల కొందరు కార్మికులు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పంచాయతీలో పనిచేస్తున్న దాదాపు 70 మంది పారిశుద్ధ్య, నీటి సరఫరా, వీధి విద్యుత్ దీపాలు, గ్రీన్ అంబాసిడర్ మరియు మల్టీపర్పస్ సిబ్బంది పేర్కొన్నారు.ఈ మేరకు వారు గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి కమలాబాయి, పంచాయతీ కార్యదర్శి సంజయ్ కు వినతిపత్రం సమర్పించారు. గత 25 సంవత్సరాలుగా పంచాయతీలో పని చేస్తున్న తాము గణేష్ సింగ్ నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని తెలిపారు. దాదాపు 10 సంవత్సరాలుగా మేస్త్రీగా విధులు నిర్వహిస్తున్న ఆయన కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు.గోరంట్ల గ్రామ పంచాయతీలో సుమారు 80 మంది కార్మికులు పని చేస్తుండగా, వారిలో కేవలం ఐదుగురు మాత్రమే గణేష్ సింగ్‌పై ఫిర్యాదు చేశారని తెలిపారు. విధులకు సక్రమంగా హాజరు కాకుండా, పనులు సరిగా చేయని కొందరు వ్యక్తిగత కారణాలతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. గణేష్ సింగ్ కార్యదర్శికి వారి పనితీరుపై నివేదిక ఇవ్వడంతోనే ఆయనను తొలగించాలనే ఉద్దేశంతో అసత్య ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు. సీఐటీయూ పేరుతో ఫిర్యాదు చేసిన నాయకులకు గోరంట్ల గ్రామ పంచాయతీ కార్మికులతో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.కార్మికుల సంక్షేమం, వేతనాల చెల్లింపులు, అవసరమైన సందర్భాల్లో అధికారులు అందించిన సహకారాన్ని వారు ప్రశంసించారు. గణేష్ సింగ్‌పై వచ్చిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించి వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలనిఅధికారులుకోరారు. ఈ కార్యక్రమంలో రంగప్ప,బాబు, కరుణాకర్, హరి, శ్రీనివాసులు,గణేష్,శంకర, భరత్,నారాయణరెడ్డి, చిన్నప్పయ్య,సోము, సతీష్ రెడ్డి, ఆవుల నరసిం హులు, సుబ్బమ్మ,ఈశ్వరమ్మ,నాగమ్మ,గంగమ్మ,నాగ రాజు, గంగన్న,రమణ, శివప్ప రమేష్ తదితర మొత్తం 70 మంది పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు



# పరిశ్రమల అనుమతులు వేగవంతం చేయాలి

▪ సింగిల్ డెస్క్ దరఖాస్తులకు కాలపరిమితిలోనే క్లియరెన్స్ ▪ జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశంలో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

**పుట్టపర్తి, జూన్ 24 మనంన్యూస్ :** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను వేగవంతంగా మంజూరు చేసి పారిశ్రామిక అభివృద్ధికి ఊతమివ్వాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సులో కుదిరిన అవగాహన ఒప్పందాలు (ఎంఓయులు),ఎస్ ఐపిబి ఒప్పందాల



అమలు పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పరిశ్రమలు త్వరగా ఉత్పత్తి దశకు చేరుకునేలా అవసరమైన అన్ని రకాల అనుమతులు సకాలంలో మంజూరు చేయాలని సూచించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, పరిశ్రమల స్థాపనలో ఎలాంటి జాప్యం చోటు చేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో కొత్తగా ఏర్పడుతున్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అవసరమైన వసతులుకల్పించాలని,వివిధ పారిశ్రామిక ప్రోత్సాహక పాలసీల కింద దరఖాస్తు చేసుకున్న యూనిట్లకు రాయితీలుసకాలంలోఅందించాలని సూచి ంచారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్ర మం , పీఎం విశ్వకర్మ పథకాల కింద మం జూర వుతున్న రుణాల పురోగతిని సమీక్షించారు. అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సహకారంతో జిల్లా లోని ఎమ్మెస్ఎంఇల డిజిటల్ సర్వేలను చేపట్టా లని అధికా



రులను ఆదేశించారు. వచ్చే నెల జులై 6న నిర్వహించనున్న“ఆత్మనిర్భర్ భారత్‌రక్షణ, పర్యా వరణ పరిశ్రమలఎకోసిస్టమ్ ప్రమోషన్“ అంశంపై రీజనల్ వర్క్‌షాప్ ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వ హించేం దుకు అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలోజీఎం, డిఐసి,జీఎం, ఏపీఐఐసీ,ఏపిపిసిబి,ఎల్డిఎంనాబార్డ్ అధికారులు, పరిశ్రమలశాఖప్రతినిధులు,జిల్లా అధికారులు, రతన్ టాటాఇన్నోవేషన్‌హబ్‌ప్రతినిధులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మ్యారేజ్ డే సంబరాలు ముగిసిన మరుసటి రోజే విషాదం

**కళ్యాణదుర్గం జూన్ 24 మనం న్యూస్ :** మంగళవారం రాత్రి కుటుంబంతో ఆనందంగా మ్యారేజ్ డే వేడుకలు జరుపుకున్న ఓ యువకుడు, మరుసటి రోజే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది ఎస్సీ కాలనీ సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్రహ్మసముద్రం మండలం గుండిగారిపల్లికి చెందిన తిప్పేస్వామి (35) మృతి చెందారు. కుటుంబ పోషణ కోసం ఒంటిమిద్ది ప్రాంతంలో నివాసం ఉంటూ ఐస్‌క్రీం బండి నడుపుతూ జీవనం సాగిస్తున్న తిప్పేస్వామి, బుధవారం ఉదయం 5 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లిన సమయంలో కళ్యాణదుర్గం వైపు నుంచి వచ్చిన గుర్తు తెలియని టాటా ఏసీ వాహనం ఢీకొట్టినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడి రోడ్డుపక్కన కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఆయనను స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో తుదిశ్వాస విడిచారు. 2018లో ఒంటిమిది ఎస్సీ కాలనీకి చెందిన శిల్పావతితో తిప్పేస్వామి వివాహం జరిగింది. అప్పటి నుంచి అక్కడే స్థిరపడి చిన్న వ్యాపారంతో కుటుంబాన్ని పోషిస్తూ వస్తున్నారు. విశేషమేమిటంటే, జూన్ 24 వారి వివాహ వార్షికోత్సవం కావడంతో మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. అయితే మరుసటి రోజే భర్త మృతి చెందడంతో శిల్పావతి కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. “నిన్నటి వరకు కుటుంబంతో సంతోషంగా ఉన్నాం. ఇలా ఒక్కసారిగా నా భర్తను కోల్పోతానని కలలో కూడా ఊహించలేదు. మా పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో తెలియడం లేదు“ అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడికి తండ్రైన తిప్పేస్వామి అకాల మరణంతో ఆ చిన్నారులు తండ్రి ప్రేమకు దూరమయ్యారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. రోడ్డు ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని వాహనాన్ని గుర్తించి, బాధ్యులపై కఠినచర్యలుతీసుకుని తమ కుటుంబానికి న్యాయం చేయాలని శిల్పావతి పోలీసులను వేడుకుంటున్నారు. అలాగే చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో



ఉంచుకుని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె తల్లిదండ్రులు కోరుతున్నారు. ఒక్క క్షణంలో జరిగిన ప్రమాదం... ఒకుటుంబంఆనందాలనుశాశ్వతంగా దూరం చేసింది. ముగ్గురుచిన్నారులకు తండ్రిని, భార్యకు జీవిత భాగస్వామిని కోల్పోయిన ఈ విషాదం స్థానికులను కలచివేసింది. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన సమీపంలో సీసీకెమెరాలుతనిఖీచేసి గుర్తు తెలియని వాహనాన్ని గుర్తించడానికి ప్రయత్నిస్తున్నారు.

# మోదీ 12 ఏళ్ల పాలన అభివృద్ధి ప్రగతిని చాటిన ఎగ్జిబిషన్



**పెనుకొండ జూన్ 24 మనం న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో “12 సంవత్సరాల నమ్మకం విశ్వాసం“ కార్యక్రమంలో భాగంగా బుధవారం బీజేపీ యువమోర్చ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లలో దేశాభివృద్ధికి చేసిన సేవలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివియన్ మాధవ్ , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , బీజేపీ యువమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు జి.ఎం. శేఖర్ సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదిక్ భాష, టీడీపీ పట్టణ అధ్యక్షుడు శ్రీరామ్ యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎస్. గోపీనాథ్, పట్టణ బీజేపీ అధ్యక్షురాలు మమత, సీనియర్ నాయకుడు ఎనుముల రామకృష్ణ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై మరింత బలమైన దేశంగా ఎదిగిందని, పేదల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలు దేశ ప్రగతికిదోహదపడ్డాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శులుహరీష్,నరేష్,జిల్లాఉపాధ్యక్షులు జయకృష్ణ, సింధు, కార్యదర్శులు సాయికుమార్, వినీష్, ప్రదీప్, హితేష్, మహిళా మోర్చా నాయకులు భాగ్యమ్మ, అనిత, ముత్యాలమ్మ,రవి, హనుమంత్, త్రినాథ్, యతిరాజ్, గోవింద్ తది తరులు,వివిధ మోర్చాల జిల్లా, రాష్ట్ర పదాధికా రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రోడ్లపై పశువులు వదిలితే చర్యలు



**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 24 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పురపాలక సంఘ పరిధిలో రోడ్లపై సంచరిస్తున్న పశువుల వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలుగడంతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద పశువులు సంచరించడం, అపరిశుభ్రతకు కారణమవుతున్నాయనే ఫిర్యాదులు ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్‌కు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పశువుల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశం ఈ నెల 27న ఉదయం 10 గంటలకు కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. పశువుల యజమానులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. సమావేశం అనంతరం వారం రోజుల గడువు ఇచ్చి, అయినప్పటికీ పశువులనురోడ్లపైవదిలితేవాటినిగోశాలకు తరలించడంతో పాటు యజమానులపై న్యూసెన్స్ కేసులు నమోదు చేస్తామని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు.

# పెనుకొండ ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్



**పెనుకొండ జూన్ 24 మనంన్యూస్ :** ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రాహుల్ దేవ్ శర్మ బుధవారం పెనుకొండ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐలు, ఎస్ఐలు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పెనుకొండ స్టేషన్ పరిధి కర్ణాటక సరిహద్దుకు సమీపంలో ఉండటంతో అక్రమ మద్యం రవాణా, విక్రయాలను అరికట్టేందుకు నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం దుకాణాల్లో ఉన్న మద్యాన్ని స్కాన్ చేయడంతో పాటు ఎక్సైజ్ ఐ యాప్ సహాయంతో క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బంది సమస్యలను ఓపికగా విన్న ఆయన వాటి పరిష్కారానికి శాఖ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్టేట్ టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, పుట్టపర్తి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. నర్సింహులు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఈ. హర్ష యశస్కర్, సీఐ సృజన్ బాబు, ఎస్ఐలు రాజశేఖర్, రాముడు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మోహన్ కుమార్ ఎన్నిక పట్ల హర్షం



**మడకశిర,జూన్ 24,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మడకశిర మండలం, వైబి హళ్లి పంచాయతీ కోడిపల్లి గ్రామానికి చెందిన జిఎచ్ మోహన్ కుమార్ ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా జి. హెచ్. మోహన్ కుమార్ ఎన్నిక పట్ల కాంగ్రెస్ శ్రేణులు తమ హర్షం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా మోహన్ కుమార్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతం, యువత సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తాన న్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాల ప్రచారంకోసం అంకిత భావంతోపనిచేస్తాననిఅయన తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీసభ్యులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డికి అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విదంగా మడకశిర మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్, ఏఐసీసీ ఓబీసీ కో-ఆర్డినేటర్‌అంబటిరామకృష్ణ,ఏఐసీసీసభ్యుడుకేటి శ్రీధర్, పలమనేరు పార్టీ ఇంచార్జీ పార్థసారథిరెడ్డి,యూత్స్ రాష్ట్ర నాయకుడు నాగ మధు యాదవ్, మడకశిర మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ టీవీఎస్ మంజునాథ్ తదితరులకు మోహన్‌ధన్యవాదాలు తెలియజేసారు. పార్టీఅభివృద్ధి,యువత సంక్షేమం, ప్రజా సమస్యలపరిష్కారానికినిరంతరంకృషిచేస్తాననిమోహన్‌కుమార్ తెలియజేసారు.

## కోటా రాజేశ్వరమ్మకు ఘన నివాళులు

మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాజీ ఎంపి అనంత వెంకట్రామిరెడ్డిలు



**మడకశిర,జూన్ 24,మనంన్యూస్:** ఉమ్మడి అనంతపురము జిల్లా కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షుడు,ఏపీ సీసీ ఉపాధ్యక్షుడు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కోట సత్యనారాయణ సతీమణి శ్రీమతి కోట రాజేశ్వరమ్మకు మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి, అనంతపురము మాజీ ఎంపి అనంత వెంకట రామిరెడ్డి తదితరులు నివాళులు అర్పించారు. శ్రీమతి కోట రాజేశ్వరమ్మ మరణించిన సమాచారం తెలుసుకున్న వారు పుట్టపర్తి చేరుకుని ఆమె పార్తివ దేహంనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్రమైన ఆత్మకు శాంతి ప్రసాదించాలని వారు దేవుడిని ప్రార్ధించారు.అనంతరం కోట సత్యం ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు కోటా కు దైర్యం చెప్పి మనో దైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో ఏ ఐసీసీ సభ్యుడు సేవామందిరం కె టి శ్రీధర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## గుండేపోటుతో ఏఎస్ఐ బండారు నారాయణ మృతి

డిఎస్పి ఆధ్వర్యంలో పామిడిలో అంత్యక్రియలు



**పామిడి జూన్ 24 మనంన్యూస్** : స్థానిక మండలపరిధిలోనీ టీచర్స్ కాలనీకి చెందిన బినారాయణకసాపురంపోలీస్‌స్టేషన్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నారాయణ గుండే పోటుతో మృతి చెందాదు ఆయన మృతి బాధాకరమనిజిల్లాఎస్పీ పేర్కొన్నారు.ఆయనకుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతునికుటుంబానికిఅండగాఉంటామనిభరోసా ఇస్తూ, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.2 లక్షలు ఇచ్చారు. పామిడిలో డి ఎస్పి శ్రీనివాసులు,పామిడి ఎస్ఐరాఘవేంద్రప్ప,గుంతకల్‌రూరల్‌వెంకట స్వామి, స్వయంగావచ్చిఆయనమృతదేహానికినివాళులుఅంత్యక్రియలు నిర్వహించారు. తోటి సిబ్బంది ఆయన సేవలను స్మరించుకుంటూ కన్నీటి నివాళులర్పించారు.



## విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించండి

- హిందూపురం విద్యుత్ శాఖ ఇఇకి మెమోరాండం
- బి -2841 యూనియన్ నాయకులు



**మడకశిర,జూన్ 24,మనంన్యూస్:** ఏపీఎస్పిడిసిఎల్ హిందూపురం డివిజన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, 33/11 కెవి సబ్‌స్టేషన్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం హిందూపురం విద్యుత్ శాఖ ఇ ఇకి వినతి పత్రం అందించి కోరడం జరిగిందని బి- 2841 యూనియన్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, అనేక 33/11 కెవి.సబ్‌స్టేషన్‌లలో నలుగురు ఆపరేటర్లు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం ముగ్గురితోనే విధులు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. దీంతోషిఫ్ట్ విధుల్లో ఇబ్బందులు ఏర్పడి కార్మికులపై అదనపు పని భారం పడుతోం దన్నారు. చాలా సంవత్సరాలుగా ఒకే చోట పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకుమ్యూచువల్ ట్రాన్స్ఫర్లుఇవ్వమని అడగగా ఇఇ, టెక్నికల్ ఏఈ కృష్ణవేణిలు సానుకూలంగా స్పందించారన్నారు.అదేవిదంగా సబ్‌స్టేషన్‌లలో అవసరమైన మౌలిక సదుపాయాలు,ఓ అండ్ఎం మెటీరియల్ కొరత ఉందనివారు వివరించారు.మేల్, ఫిమేల్ కాంటాక్ట్స్, పీజీక్లాంప్స్, ఎర్త్ రాడ్స్ వంటి సాంకేతిక సామగ్రితో పాటు గమ్ బూట్లు, గ్లౌజులు, టార్చ్ లైట్లు, రైన్ కోట్లు వంటి భద్రతా పరికరాలను వెంటనే అందుబాటులో ఉంచాలని వారు విజ్ఞప్తి చేసారు. విద్యుత్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేం దుకు అవసరమైన సిబ్బంది, భద్రతా సామగ్రిని అందించి కార్మికుల సమస్యలను త్వరితగతిన పరి ష్కరించాలని యూనియన్ నాయకులు కలసి ఇ ఇని వారు కోరారు. కాంట్రాక్ట్‌కార్మికుల సమస్యలపైఇఇ చంద్ర నాయక్ సానుకూలంగా స్పందిం చారని వారు తెలిపారు. కార్యక్రమంలోబి -2841యూనియన్ నాయకులు జి.హరిప్రసాద్‌నాయక్,కేజీ వెంకటేష్, మంజుస్వామి, దాదాపీర్ గోవిం దరాజులు, రవికుమార్, తదితరులు కాం ట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## మడకశిర రెండవరోజు కొనసాగిన ఆర్టీసీ ఉద్యోగస్తుల నిరసన

– డిఎంకు మెమోరాండం సమర్పించిన ఎన్ఎంయుఏ నాయకులు



**మడకశిర,జూన్ 24,మనంన్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ పరిరక్షణ కోసం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు చేపట్టిన నిరసన మడకశిర ఆర్టీసీ డిపో జెఏసి ఆధ్వర్యంలో రెండవ రోజైన బుధవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగస్తులు కలసి గేట్ మీటింగ్,ధర్నా కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఇదే సంవత్సరం మార్చి 30నుండి ఇప్పటి వరకు అన్నో సార్లు ఆర్టీసీ ఉన్నత స్థాయి అధికారులకు, స్థానిక డిపోడిఎంకు ప్రధానమైన 18 డిమాండ్లతో కూడిన మెమోరాండంనుసమర్పించి నప్పటికీ ప్రయోజనం శూన్యమన్నారు. డిపోలో నెలకున్న సమస్యలు పరిస్కారం అయ్యేంతవరకు తమ నిరసన లను మరింత ఉధృతం చేస్తామన్నారు. దీనిలో భాగంగానే జులై 3,4 తేదీల్లో రెండు రోజులు జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఇదే విషయమై ముందుగానే డిపో మేనేజర్ కు మెమోరాండంను ఇవ్వడం జరిగిందని ఎన్ ఎంయుఏ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మడకశిర డిపో కమిటి జెఏసి,ఎన్ఎం యుఏ నాయకులు ,డ్రైవర్లు ,కండక్టర్లు,మెకానికల్స్‌సిబ్బంది, పాల్గొన్నారు.



## అగళి మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

– డ్రోన్ల సహాయంతో గట్టి నిఘా – ఎస్ఐ రంగడు యాదవ్



**అగళి,జూన్ 24,మనంన్యూస్:** అగళి మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అగళి ఎస్ఐ రశీగడు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన విల్లకారులతో మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, పెనుకొండ డిఎస్పీ యు.నరసింగప్ప ఆదేశాల మేరకు,మడకశిర రూరల్ సీఐ ఏ.రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కర్నాటక సరి హద్దులో ఉన్న అగళి మండలంలోఅసాంఘిక కార్యక్రమాలు నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కోసం డ్రోన్లతో గట్టి నిఘా పెట్టడం జరిగిందన్నారు.దీనిలో భాగంగానే అగళి మండలం నందరాజనపల్లి,కర్ణాటకలోని కార్పేపల్లి,పి. బ్యాడగెర తదితర గ్రామ పరిసరాలలో డేడ్రోన్‌బీట్‌నిర్వహించడం జరిగినదన్నారు. ఎక్కడైనా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు పేకాట, కోడిపందాలు, మట్కాతదితర జూదలు ఇసుక దందా తదితర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన డ్రోన్ కెమెరాతో నిగా ఉంచి వారిపై గట్టి కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రంగడు యాదవ్‌తనదైనశైలిలోహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అగళి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగులు

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 24 మనంన్యూస్ :** ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయని వాటిని అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రజాదర్బార్ పిర్యాదుల స్వీకార కార్యక్రమం నిర్వహించిపిర్యాదులు స్వీకరించారు.. సమస్యలతో వచ్చే ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం చేసేందుకు సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి వారి సమస్య పరిష్కారం చేసేలా ఎమ్మెల్యే అమిలినేని చర్యలు చేపడుతున్నారు. కేవలం అధికారులకు చెప్పి వదిలేయకుండా తిరిగి అధికారుల నుంచి సమస్యపరిష్కారం అయిందాలేదా అని తిరిగి తెలుసుకుంటూముందుకు సాగుతున్నారు..చాలా వరకు వైసీపీ ప్రభుత్వంలో అడ్డదిడ్డంగా చేసిన కబ్జాలు, రస్తా సమస్యలు, భూమి సర్వే సమస్యలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్‌ల కోసమే అధికారుల చుట్టు తిరుగుతున్నారని నిత్యం సమస్యలతో వచ్చే వారి నుంచి వినతులుస్వీకరిస్తూసంబంధిత అధికారులకు వాటిని పంపిసమస్య పరిష్కారంకోసం పనిచేస్తున్నారు



## ఘనంగా అమరాపురం చెరువుకట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ద్వార తోరణం ప్రారంభోత్సవం





**అమరాపురం,జూన్ 24,మనంన్యూస్:** అమరాపురం చెరువుకట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నూతన ద్వార తోరణంను బుధవారం అత్యంత వైభవంగా ఘనంగా ప్రారంభించారు. అమ రాపురం ఆర్య వైశ్య సంఘం,శ్రీ ఆంజనేయ స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో ద్వారా తోరణం నకు ప్రత్యేక అలంకరణ చేసి,వివిధ హోమాలు జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్ర దాయ బద్దంగా వేద మంత్రాలతో ప్రధాన అర్చ కులు ఏసి అశ్వర్థ నారాయణ శాస్త్రి,శ్రీనిధి బట్టర్ వారి ప్రత్యేక పూజ కార్యక్రమాలతో ద్వారాతో రణంను ప్రారంభించారు.అనంతరం శ్రీ ఆంజ నేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేశారు.ద్వార తోరణం ప్రారం భోత్సవం సందర్భంగా, ప్రజలకు,యావన్మశీది భక్త జనులకు స్వీట్స్,అన్న ప్రసాదం చేపట్టారు.ఈ కార్యక్ర మంలో సేవా కర్తలు శ్రీ మంజునాథ్ ఏలెక్ట్రి కల్స్ యజమాని మంజునాథ్,భరతరాజు హార్డ్ వేర్



యజమాని భరతరాజు కుమారుడు అశోక్,ఆర్య వైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు ఎస్ కె చంద్ర శేఖర్‌గుప్తా, రాము,తదితరులు ఆర్య వైశ్య సంఘం నిర్వాహకులు,శ్రీ ఆంజనేయ స్వామి భక్త బృందం, అధిక సంఖ్యలో భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్దలతో శ్రీ సీతరాములు విగ్రహ ప్రతిస్టాపన

– ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డాక్టర్ రఘువీరారెడ్డి



**మడకశిర,జూన్ 24,మనంన్యూస్:** మడకశిర నగర పంచాయతీ పరిధిలోని బ్యాగర్లపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సీతరాములు విగ్రహ ప్రతిస్టాపన కార్యక్రమంను బుధవారం భక్తి శ్రద్దలతో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు,నీలకంతాపురం దేవస్థానములు కమిటి చైర్మన్ డాక్టర్ రఘువీరారెడ్డి హాజరుయ్యారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు, యూత్స్,విగ్రహ ప్రతిస్టాపన కమిటి చైర్మన్ రఘువీరారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిపించారు.మహా మంగళహారతి,తీర్థ ప్రసాదం స్వీకరి ంచారు.అనంతరం దేవస్థానం అర్చకులు వేద మంత్రాలతోశాలువాకప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి దీవిం చారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డు కమిటి మాజీ చైర్మన్ జి.ప్రభాకర్ రెడ్డి, మడకశిర మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు టీవీఎస్ మంజునాథ్, లెక్చరర్ బేగార్లపల్లి నాగరాజు,నాయకులు డాక్టర్‌రవిశంకర్,బాబు ప్రసాద్,సాయి, దేవ స్థానంకమిటినిర్వాహకులు,గ్రామస్తులు,అధికసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.



## మల్లి నాయకనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

■ సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి ■ జిల్లా వైద్యాధికారిణి శ్రీమతి ఫిరోజాబేగం డిప్యూటీ డిఎంహెచ్వో మంజువాణిలు



**మడకశిర,జూన్ 24,మనంన్యూస్:** మడకశిర నగరపంచాయతీ పరిధిలోని మల్లి నాయకనపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా వైద్యాదికారిణి శ్రీమతి డాక్టర్ ఫిరోజ్ బేగం,డెప్యూటీ డి ఎం అండ్ ఎచ్ఓ శ్రీమతి డాక్టర్ పి ఎస్ మంజువాణి,ఏపిఎంఓ ఇంచార్జీలు కలసి సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మండల కేంద్రం లో గల వైద్యాధికారులకు పలు సూచనలిస్తూ ఐ విఆర్ఎస్‌కాల్స్‌ఇండికేటర్స్‌పైప్రజలకు, హాస్పిటల్ కు వచ్చే పేషెంట్స్ కు అవగాహన కల్పించాల న్నారు. హాస్పిటల్ లో పరిశుభ్రతను తుచా తప్ప కుండ పాటించాలని, ఆరోగ్యాశాఖ వారు ఇచ్చిన అన్ని ఇండికేటర్స్ లను తప్పక పాటించాలని ఆదేశించారు. హాస్పిటల్ కు వచ్చే రోగులతో ప్రేమగా పలకరించి వైద్యం అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి ఫీల్డ్ లెవెల్ వర్కర్స్ కు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. మలేరియా మాసోత్సవాల సందర్భంగా ప్రజలకు విరివిగా సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పిం చాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాసుపత్రి వద్ద పేదలకు అన్నదానం



**అనంతపురం, జూన్ 24, మనంన్యూస్** : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లుఆశ్రమం, శ్రీ విఘ్నేశ్వరాయ నమః శ్రీ సద్గురు సాయినాథ్ మహారాజ్ అన్నప్రసాద సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద లకు అన్నదానం చేశారు. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి, ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, నబి రసూల్, రామకృష్ణ, రవి కుమార్ వారి సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లా డుతూ సుదూర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే పేదలు ఆకలి తీర్చడానికి అదృష్టం ఉండాలన్నారు. దేవుడు మాకు ఇచ్చిన కొంతలో పేదలకు ఏదో ఒక రూపంలో సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. బాధ్యతగా పేదల ఆకలితీర్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇవాళ దాదాపు 200 మందికి అన్నదానం చేశామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమాలకు హాజరు

■ ఎచ్ఆర్ పాళ్యం ప్రాథమిక పాఠశాల తనిఖీ ■ రాష్ట్ర కుంచిటీ వక్కలిగర కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర,జూన్ 24,మనంన్యూస్:** వివిధ ప్రాంతాలలో బుధవారం జరిగిన పలు శుభ కార్యక్రమాలకు రాష్ట్ర కుంచిటి వక్కలిగర కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ హాజరై నూతన వధు వరులను దీవించారు.పరిగి మం డలం ఊటుకూరు గ్రామం సంగమేశ్వర ఆల యంలో జరిగిన పెళ్లికి హాజరై నూతన వధు వరులను దీవించారు.ఇరు కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు.తమ ఆహ్వానం మన్నించి పెళ్లి వేడుకలకు హాజరైన చైర్మన్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మడకశిర మండలం,ఆమి దాలగొంది పంచాయతీ ఎచ్ ఆర్ పాళ్యం గ్రామంలో ప్రాథమిక పాఠశాలను అకస్మి కంగా తనిఖీ చేసారు. మధ్యాహ్నం భోజన పథకం ను అయన పరిశీలించారు.విద్యార్థులతో మమేకమై భోజనం రుచులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య, హాజరు శాతంపై ఆరా తీశారు. పాఠశాలవసతులగురించిఉపాధ్యా యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఒక శుభ కార్యక్రమా నికిహాజరయ్యారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులుటీడీపల్లి మంజునాథ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, డీలర్ నరసేగౌడ్, రాజశేఖర్ పాల్గొన్నారు.



## మతం మారిన- మాపై కుల వివక్షత మారలేదు



**అనంతపురం, జూన్ 24, మనంన్యూస్ :** దళితు క్రైస్తవులకు ఎస్సీ హోదా కలపించాలని, 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు పరచాలని, భారత రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి (ఎమ్మార్పీఎస్ రాయ లసీమ జిల్లాల అధ్యక్షులు) డా. హెచ్ అక్కులప్ప అధ్య క్షతన సభను కొనసాగిస్తూ, దళితులు నివసిస్తున్న గ్రామా లలో, పట్టణాలలో వారి పట్ల అత్యధికంగా కుల వివక్షత దాడులే జరుగుతున్నాయి. మతం మారిన వారి అభివృద్ధి మాత్రం శూన్యమే అంటూ గత 2004 సంవత్సరంలో రంగనాథ మిశ్రా కమిషన్ తేల్చింది. ప్రస్తుతం దళిత క్రైస్తవులు జీవనం, అలాగే ఉందని ప్రస్తుతం కేజీ బాల కృష్ణ కమిషన్ క్షేత్ర స్థాయిలో పర్యటించి పక్క నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ కోరారు. (వక్తులు) ఈ సమా వేశానికిముఖ్య అతిథీగా విచ్చేసిన ఏఐసీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ 1956లో సిక్కులకు ఏవిధంగా ఎస్సీ హోదా ఇచ్చారో 1990సంలో బౌద్ధులకు ఎస్సీ హోదా ఇచ్చారో అదే తరహాలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని తెలియజేసారు. క్రైస్తవ పాస్టర్ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు అనిల్ జోసఫ్ మాట్లా డుతూ దళిత క్రైస్తవులందరూ ఉమ్మడిగా పోరాటానికి సిద్ధం అవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేపీ నారాయణస్వామి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దళిత హిందువులకు దళిత క్రైస్తవులకు మధ్య గొడవలు సృష్టించి రాజ్యాధికారంకు చేరకుండా కుట్ర పడుతుందని అన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే వరకు పోరాటాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వన్ని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయ కులు అడ్వకెట్ హరిప్రసాద్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్,ఎమ్మార్పీఎస్‌నాయకులుటైలర్ వన్నూరు స్వామి, గోవిందు,యర్రకుళ్ళయప్ప,ఎల్ఆర్పీఎస్‌నాయకులు పూల చర్లరాజశేఖర్,ఉరవకొండరాజు, ధనుంజయ్, కురుగుంట ఈశ్వరయ్య, కోత్తురు రామాంజినేయులు, పాస్టర్లు మల్లేష్ పిల్లగుండ్ల కాలనీ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సాగులో ఉండే ప్రతి రైతుకి పట్టాలు ఇవ్వాలి



**నంబులపూలకుంట జూన్ 24 మనంన్యూస్** : మండల కేంద్రం స్థానిక బస్టాండ్ వద్ద ప్రతిపక్ష పార్టీలు వైసీపీ పార్టీ రైతులు ధర్నాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వైసీపీ కదిరి ఇంచార్జ మక్బూల్ భాష ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధి మరికొమ్మదిన్నె వెల్లి చలమల వంకమద్ది ధనియాలు చెరువు ప్రాంతాల అనేక మంది రైతులు వ్యవసాయం జీవనముగా భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు వ్యవసాయానికి అనుకూలమైన భూమి అలాంటి భూమి రైతులు అనుభములో ఉన్న వారికి పట్టాలి ఇవ్వకుండా కూటమిప్రభుత్వం సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నది సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయకుండా రైతులకు భూపట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ భూమిని నమ్ముకున్న రైతుకు అన్యాయం జరిగితే గ్రామస్థాయి నుంచి అనేకమంది రైతులతో భారీ ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని తెలివి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు ప్రతిపక్ష పార్టీలు రైతు సంఘ నాయకులు రైతులు ప్రజలు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన కొల్లకుంట వరుణ్ కుమార్ రెడ్డి



**హిందూపురం జూన్ 24 (మనంన్యూస్):** కడప జిల్లా పులివెందుల పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ జాయింట్ సెక్రెటరీ కొల్ల కుంట వరుణ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా వైయస్ జగన్ అంటే వీరాభి మానిగా ఉన్న వరుణ్ కుమార్ రెడ్డి పులివెందులకు వెళ్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ఆప్యాయంగా పలకరించి వైసిపి బలోపేతానికి కృషి చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరవేయాలని సూచించారు. ఎన్నికల విజయానికి బూత్ కమిటీలు ఎంతో కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది అని దీన్ని దృష్టిలో పెట్టుకొని బూత్ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అర్హులకు ఓటు హక్కు సద్వినియోగం చేసుకొనే విధంగా కృషి చేయాలని వైయస్ జగ న్మోహన్ రెడ్డి సూచించినట్లు వరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## బెస్తరపల్లి సచివాలయంకు చేరిన వేరుశనగ

– మనం వార్తకు స్పందించిన ఉన్నతాధికారులు

**కుందుర్పి, జూన్ 24 మనంన్యూస్** : రిజస్టేషన్ చేయించుకొన్న రైతులుకు వేరుశెనగ బస్తాలు లారీలోడునుమండలంలోని బెస్తర పల్లి గ్రామ సచివాలయం కార్యాలయంకు బుధవారం చేరిందని ఆ గ్రామస్తులు తెలిపారు. ఈనెల 23న మనం దినపత్రికలో వేరుశనగకు రిజిస్ట్రేషన్ చేసిన రైతులకు అందని వేరుశెనగ అన్న వార్త కథనాన్ని ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే. అయితే ఈ వార్తకు జిల్లా వ్యవసాయ శాఖా అధికారులు ఎట్టకేలకు వెంటనే స్పందించి బెస్తరపల్లి గ్రామా సచివాలయంకు వేరుశనగ బస్తాలు లారీ లోడు ద్వారా తరలించినట్టు ఆ గ్రామస్తులు,సిపిఐ నాయకులు, బికె, గోపాల్ తెలిపారు. వేరుశనగను అధికారులు వెంటనే తరలించి నందుకు రైతులుకు వేరుశెనగ రిజిస్ట్రేషన్ చేసిన వేరుశెనగ అందలేదని చికటిలో వున్న సమస్యను వెలుగులోకి అధికారులు దృష్టికి తీసుకొచ్చి మా సమస్యను పరిష్కరించడానికి మార్గం చూపినందుకు అధికారులుకు, మనం సినీయర్ పాత్రికేయులుకు రైతులు ,సిపిఐ నాయకులు , మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


వేరుశెనగకు రిజిస్ట్రేషన్ చేసిన రైతులకు అందని వేరుశనగ

మనం https://www.manamepaper.com/clip/266305
Ananthapuram (24-6-2026)

## పోలీస్ స్టేషన్ ముందే దాడులు.. ఇక ప్రజలకు రక్షణ ఎక్కడ..?

- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగమా..? శాంతిభద్రతలు గాలికొదిలేశారా..?
- అధికార అహంకారానికి ప్రజలే సమాధానం చెబుతారు
- వైఎస్సార్‌సీపీ శ్రీ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి మేదర శంకర్



**గోరంట్ల జూన్ 24 మనంన్యూస్ :** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతుండగా, అధికార పార్టీ నాయకుల దాడులు పెరిగిపోతున్నా యని వైఎస్సార్‌సీపీ శ్రీ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి మేదర శంకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా తాడిపత్రిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గంగులకుంట కేశవరెడ్డిపై జరిగిన దాడిని, అలాగే పెనుకొండలో దళితులపై జరిగిన దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగానే ఒక రాజకీయ నాయకుడిపై దాడి జరగడం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా నిర్వీర్యమైందనే విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. పోలీస్ స్టేషన్ ముందు నాయకుడికి రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? రాష్ట్రంలో చట్టపాలన ఉందా లేదా అన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి అని ఆయన అన్నారు. పెనుకొండలో దళిత సోద రులపై జరిగిన దాడులు అమానుషమని పేర్కొన్న శంకర్, అధికార పార్టీ నాయకుల అనుచరులే దాడులకు పాల్పడటం దురదృష్టకరమన్నారు. బలహీన వర్గాలపైజరుగుతున్నదాడులను చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు. రాష్ట్ర హోంమంత్రి అనితపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి హోంమంత్రిగా వ్యవహ రించాల్సిన బాధ్యతను మరిచి, రాజకీయ వ్యాఖ్య లకే పరిమితమవుతున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అధికారం శాశ్వతం కాదని, అహంకార రాజకీయాలు ఎక్కువకాలం సాగవని హెచ్చరించిన ఆయన, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయడం ద్వారా ప్రజల గొంతును అణచివేయలేరన్నారు. అధికార పార్టీ నేతలు దాడుల రాజకీయాలకు స్వస్తి చెప్పి బాధ్య తాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ వ్యవస్థనురాజకీయ కక్షసాధింపులకు ఉపయోగించడం మానుకోవాలని, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎలాంటి బెదిరింపులకు భయపడబోరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యపరిరక్షణకోసంతమపోరా టం కొనసాగుతుందని,"రెడ్‌బుక్‌పాలనకుకాలం చెల్లింది"అంటూమేదర శంకర్ ఘాటుగా హెచ్చరించారు

## రీ సర్వే పేరుతో పేదల భూములు అయోమయం

**ఆమడగూరు జూన్ 24 మనంన్యూస్** : మండలంలో 10 గ్రామ పంచాయతీలో పేదల భూములు అసైన్డ్ భూములు కావడంతో ఎస్సీ ఎస్టీ మైనార్టీ భూములు అసైన్డ్ భూములు కావడంతో ప్రభుత్వం భూ పంపిణీకార్యక్రమం చేపడుతుంది డి పట్టాలు పాసుబుక్కులు మంజూరు చేస్తుంది కానీ దాదాపు 40 సంవత్సరాలు నుండి భూమి దున్ని పంట పెట్టుకుంటూ పేదల పిల్లలను చదివించుకుంటూ వారి ఆరోగ్యాలను కాపాడుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటారుఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద రైతులు వారికి ఏదైనా ఆస్తి ఉందంటే ఆ అసైన్డ్ భూమి అని ఆవేదన వ్యక్తపరిచారు అసైన్డ్ భూములను కొంతమంది భూమి ఉన్న భూస్వాములు పెద్దరైతులేభూములు అసైన్డ్ భూములు డి పట్టాలు పట్టాదారపాస్ పుస్తకాలు చేసుకుంటున్నారు ఇప్పటికైనా రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లోకి వెళ్లి అసలైన లబ్ధిదారులను గుర్తించి భూమి పైన అనుభవంలో ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో ఆ పేద



రైతుకే అసైన్డ్ భూమిని వారికి పట్టాదర్ పాస్ బుక్ చేయాలని ఆర్‌సిపి మున్నా మాట్లాడారు గ్రామాల్లో కొంతమంది పెత్తందారులు భూములను అనువములో ఉన్న రైతులకు మాయమాటలు చెప్పి ఉన్న భూములు కూడా కాజేస్తున్నారు ఇటువంటి తప్పుడు ప్రక్రియను రెవెన్యూ అధికారులు సహకరించరాదని ఆర్ సి పి వారు తెలియజేశారు అసైన్డ్ పట్టా ఫారం భూములను కొంతమంది అధికారులతో స్నేహపూర్వకంగా ఉండి ఆన్లైన్ చేసుకోవడం జరిగింది అలాంటి వాటిని మండల తాసిల్దార్ మారుతీ ప్రకాష్ దృష్టికి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి మున్నా ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ విషయం పైన తాసిల్దార్ వీటిని అతి తక్కువ కాలంలోనే పరిష్కరించే మార్గంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఆర్సిపి ఇన్చార్జి మున్నా మాట్లాడుతూ భూమి లేని నిరుపేదలకు భూపంపిణీకార్యక్రమంలోఎస్సీఎస్టీబీసీ మైనార్టీలకు భూ పంపిణీ జరుగుతుంది కానీ అదే భూమిని కొంతమంది రెవెన్యూ అధికా రులతో స్నేహపూర్వకంగా ఉండి పేదల భూము లను భూమి ఉన్న రైతులేపుణ్యభూమికూడా ఆన్లైన్ చేసుకుంటు న్నారు కావున వీటి పైన రెవెన్యూ డిపార్ట్మెంట్ తక్షణమే చర్యలు తీసుకొని ఎవరైతే భూమి దున్నే సాగు చేసుకుంటున్నారు వారి పేరుతోనే డి పట్టా ఫారం మంజూరు చేయా లని అనుభవంలో లేని రైతులకు డిపట్టాల్ మంజూరు చేశారు వాటిని వెంటనే రద్దు పరిచిఅసలైనలబ్ధిదారులకున్యాయంచేస్తారని మండలతాసిల్దార్ ప్రకాష్‌కుతెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్‌సి పి ఇన్చార్జ్ ఉన్న మండల కార్యదర్శి శీన భూమి కోల్పోయిన రైతులు పాల్గొన్నారు

## ఉరవకొండలో ముగిసిన సిపిఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు

**కుందుర్పి ,జూన్ 24,మనంన్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ , సిపిఐ, జిల్లా స్థాయి శిక్షణా తరగతులు ఉరవకొండ తాలూకాలో బుధవారం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ మూడవ రోజు సిపిఐ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఈ కార్యక్రమానికి కుందుర్పి మండల నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు వాహనంలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా నాయకులు హాజరై సిద్ధాంత తరగతులు బోధించారు. కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై సిద్ధాంతపరమైన అవగాహన, పార్టీ విధానాలు, ఉద్యమ వ్యూహాలపై కామ్రేడ్ రామకృష్ణ శిక్షణ ఇచ్చి అవగహన కల్పించేలా జనజాగృతి చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో జిల్లా నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై పోరాటాలు ఎలా చేయాలనే దానిపై దిశానిర్దేశం చేశారు. "పార్టీని బలోపేతం చేసి ప్రజల పక్షాన నిల బడాలని కార్యకర్తలకుపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు జి, గోపాల్, నరసింహులు, కె, ఈరన్న, నాగభూషణం,రామదాసు, నాగరాజు, బండ మిదపల్లి,కురుబ,ఈరన్నకొమర, నరసింహ మూర్తి, తదితరలు పాల్గొన్నారు.



## గంటాపురంలో కాశీం స్వాములకు పూజలు

పూల గంపలు ఊరేగింపు



**బత్తలపల్లి, జూన్ 24 మనంన్యూస్:** మొహర్రం వేడుకలు పురస్కరించుకొని గంటాపురంలో కాసింహస్వామి వేడుకలు ప్రారంభమయ్యాయి. బుధవారం చిన్నసరగతి కార్యక్రమాన్ని ముల్లాలు నిర్వహించారు. అగ్నికున్నన్ని వెలిగించి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం గంటాపరానికి చెందిన పల్లపోతుల సూర్య ప్రకాష్( స్టోర్ ప్రకాష్)కాశీం స్వాములకు నాలుగుపూల హారాలను తీసుకురాగా గ్రామ సరిహద్దు నుంచి ఊరేగింపుగా పీర్ల మకానం వరకు తీసుకువచ్చారు. బాణ సంచాలు పేలుస్తూ గ్రామంలో ఊరేగించారు. గ్రామస్తులందులు పాల్గొన్నారు.





# భద్రత ఎక్కడ..? దొంగలకు ఏటీఎంలే టార్గెట్..!

**- ఖర్చుల కోత పేరుతో బ్యాంకుల నిర్లక్ష్యం**
**-కెమెరాలు ఉన్నా పనిచేయవు.. బ్యాంకులు చూసినా పట్టించుకోవు..!**
**-నగదు భద్రతపై బ్యాంకుల నిర్లక్ష్యం.. ప్రజల డబ్బుకు రక్షణ ఎక్కడ..?**








ప్రజలకు అత్యవసర సమయంలో నగదు సేవలు అందించాల్సిన ఏటీఎం కేంద్రాలు ప్రస్తుతం భద్రతా రాహిత్యానికి ప్రతీకలుగా మారుతున్నాయి. ఒకప్పుడు సెక్యూరిటీ గార్డులు, పటిష్ట నిఘా, నిరంతర పర్యవేక్షణతో నిర్వహించిన ఏటీఎంలు నేడు నిర్లక్ష్యానికి నిలయాలుగా మారాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖర్చుల తగ్గింపు పేరుతో భద్రతా వ్యవస్థలను కుదించడం వల్ల నేరగాళ్లకు ఏటీఎంలు సులభ లక్ష్యాలుగా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న ఏటీఎం చోరీలు, బ్యాంకు దొంగతనాలు భద్రతా వ్యవస్థలోని బలహీనతలను బహిర్గతం చేస్తున్నాయి. ధర్మవరం ప్రాంతంలో ఏకంగా ఏటీఎం యంత్రాన్నే ఎత్తుకెళ్లిన ఘటన, తూముకుంట చెక్‌పోస్ట్ పరిసరాల్లో భారీ దోపిడీ వంటి సంఘటనలు ప్రజల్లో భయాందోళనలకు దారితీశాయి. ఈ ఘటనలు కేవలం నేరగాళ్ల సాహసానికే కాదు, బ్యాంకుల నిర్లక్ష్యానికి కూడా నిదర్శనంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏటీఎంల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు చాలాచోట్ల పనిచేయడం లేదని, ఉన్న కెమెరాల ఫుటేజ్ కూడా స్పష్టంగా రికార్డు కాకపోవడం వల్ల నేరాల దర్యాప్తుకు ఉపయోగపడడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కొన్ని కేంద్రాల్లో తలుపులు సరిగా లేకపోవడం, వెలుతురు లేకపోవడం, పరిశుభ్రత కరువవడం పరిస్థితిని మరింత దారుణంగా మారుస్తోంది.నగదు భద్రతకు పూర్తి బాధ్యత వహించాల్సిన బ్యాంకులు చోరీ జరిగిన తర్వాత మాత్రమే స్పందించడం విమర్శలకు తావిస్తోంది. ముందస్తు జాగ్రత్తలు, ఆధునిక అలారం వ్యవస్థలు, భద్రతా సిబ్బంది నియామకం వంటి చర్యలను విస్మరించడం వల్లే నేరగాళ్లు రెచ్చిపోతున్నారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికే అనేక బాధ్యతలతో నిమగ్నమైన పోలీసులకు ఏటీఎం చోరీలు అదనపు భారంగా మారుతున్నాయి. నేరం జరిగిన తర్వాత దర్యాప్తు కంటే ముందుగానే భద్రతా చర్యలు చేపట్టడం ద్వారా ఇలాంటి ఘటనలను నివారించవచ్చని పోలీసులు సూచిస్తున్నారు. ప్రజల కష్టార్జిత సొమ్ము భద్రత విషయంలో బ్యాంకులు ఇకనైనా మేల్కొని, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే "ప్రజల డబ్బుకు రక్షణ ఎక్కడ?" అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి బ్యాంకులకే ఎదురవుతుంది.

**- శ్రీ సత్యసాయి జిల్లా జూన్ 24 మనం న్యూస్**

## ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయొద్దు... ఉద్యోగుల జేఏసీ నాయకులు

**కదిరి రూరల్ జూన్ 24 మనంన్యూస్:** ఆర్టీసీ ని ప్రవేటుపరం చేయద్దు అంటూ ఆర్టీసీ కార్మికులు నినాదాలు చేస్తూ కదిరిఆర్టీసీ డిపో నందు.ఉద్యోగుల జె.ఎ.సి: నాయకులు బుధవారం రెండవ రోజు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగ జె ఎ సి నాయకులు మాట్లాడుతూ ఏపిఎస్ ఆర్టీసీ మనుగడుకు దెబ్బతీసే ఎలక్ట్రికల్ బస్సులను ప్రయివేటు వారికి ఇవ్వరాదని, ఆర్టీసీ కార్మికులు సిబ్బంది చేత నడిపించాలని రెండవరోజు కదిరి డిపో నందు జాయింట్ యాక్షన్ కమిటి ఉద్యోగులు పెద్ద ఎత్తున రెడ్ బ్యాడ్జిలు ధరించి, ధర్నా కార్యక్రమం నిర్వహించినారన్నారు. ఆర్టీసీ లో స్త్రీ శక్తి పథకం ను ఆర్టీసీ సిబ్బంది దిగ్విజయం గా ఉద్యోగులు కొనసాగిస్తూ... అధిక పనిఒత్తిడి ఎదురైన ప్రభుత్వం నకు మంచి పేరు రావాలని కష్టించి పనిచేస్తున్నారన్నారు, ఆర్టీసీని లాభాల కోసం కార్మికులు పనిచేస్తున్న ప్రభుత్వం ఆర్టీసీని నీరుగార్చే విధంగా వ్యవహరిస్తుందని వారు తెలిపారు. ఆర్టీసీని ప్రవేట్ పరం చేసే ప్రతిపాదనలు ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండు చేశారు. ఆర్టీసీ లో ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వం 1500 కొత్త బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ



సంస్థ ద్వారా ప్రభుత్వం ప్రజలకు మంచి రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. 2022 నుండి బకాయి వున్న లీవ్ ఎన్-క్యాష్ మెంట్ డబ్బులు, కరువు భత్యము, నూతన వేతన సవరణ చేసి, ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు తక్షణమే చెల్లించాలని, మెరుగైన వైద్య సౌకర్యము కల్పించాలని, గ్యారేజి ఉద్యోగులకు పనిముట్లు తెప్పించాలని వారుడిమాండు చేశారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమములో జె.ఎ.సి నాయకులు నబీరసూల్, ఎన్.వి.రమణ, జి.వై.పి.రావు, బైరిశెట్టి, శంకరప్ప, అజీజ్, రవీంద్ర,సురేంద్ర, నారాయణ, లక్ష్మీదేవమ్మ, వహీదా బేగం, సుమలత, జయలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల భవిష్యత్తుకు నవచేతన భరోసా

**-ఏఐ సాంకేతికతతో 0--6 ఏళ్ల పిల్లల అభివృద్ధి పరిశీలన**
**- గోరంట్ల మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో స్క్రీనింగ్ ప్రారంభం**

**గోరంట్ల, జూన్ 24మనం న్యూస్ :** చిన్నారుల సమగ్ర అభివృద్ధిని ప్రారంభ దశలోనే అంచనా వేసి, అభివృద్ధి లోపాలను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవచేతన ఏఐ యాప్ ద్వారా గోరంట్ల మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది.పుట్టిన శిశువు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లల వరకు ఈ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల అనుమతితో, ముఖ్యంగా తల్లి సమక్షంలో నిర్వహించే ఈ ప్రక్రియ ద్వారా పిల్లల వయస్సుకు అనుగుణంగా ఉండాల్సిన అభివృద్ధి మైలురాళ్లను పరిశీలిస్తున్నారు.



పిల్లల శారీరక, భాషా, స్థూల మరియు సూక్ష్మ కదలికలు, సామాజిక, భావోద్వేగ వికాసం వంటి అంశాలను ఏఐ ఆధారిత యాప్ ద్వారా నమోదు చేసి విశ్లేషిస్తున్నారు. తద్వారా అభివృద్ధిలో ఏవైనా జాప్యాలు లేదా లోపాలు ఉంటే వాటిని ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడుతుంది.
అంగన్వాడి కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి తెలిపారు. తల్లిదండ్రులందరూ ఈ కార్యక్రమానికి సహకరించి పిల్లల భవిష్యత్తును మరింత మెరుగుపరచాలని ఆమె కోరారు.

## డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దాం- జూనియర్ సివిల్ జడ్జి నిఖిల్ రెడ్డి

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 24:** సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ లేని నవ సమాజ నిర్మాణానికి ఐక్యంగా కృషి చేద్దామని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి నారంరెడ్డి నిఖిల్ రెడ్డి సూచించారు. డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు కుటుంబాలు వీధిన పడతాయన్నారు. బుధవారం సప్తగిరి కళాశాలలో మండల న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం సాగించాలన్నారు. డ్రగ్స్ బారినపడి ఆరోగ్యాన్ని దెబ్బ తీసుకోవడంతో పాటు పట్టుబడితే పోలీసు కేసుల్లో పేర్లు నమోదు అవుతాయన్నారు. అలా పేర్లు నమోదైన అభ్యర్థులకు ఏ ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత ఉండదన్నారు. తల్లిదండ్రులు ఎన్నో వ్యయప్రయాలకోర్చి విద్యాభ్యాసం కోసం పంపుతుంటారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత ఆశయాలతో విద్యాభ్యాసం సాగించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో తరచూ డ్రగ్స్ వాడకం వల్ల చోటుచేసుకుని దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని న్యాయమూర్తి సూచించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో డ్రగ్స్ లేని నవ సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని న్యాయమూర్తి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, న్యాయవాదులు ఫణి ,నవేరా, రవిచంద్ర, లోక్ అదాలత్ సిబ్బంది రాజా, పారా లీగల్ వాలంటీర్లు మార్గదర్శి మాళప్ప, గోపాలకృష్ణ, చంద్రకాంత్, గణేష్, శశి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలసిన వైసీపీనేత కొండూరు వేణుగోపాలరెడ్డి

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 24:** పులివెందుల క్యాంపు కార్యక్రమలో ఏపీ మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డిని బుదవారం హిందూపురం సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ శుభ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకొన్నట్లు తెలుస్తోంది.



# రైతు వివరాల నమోదు వేగవంతం చేయాలి

**-అర్హులైన ప్రతి రైతుకూ ప్రభుత్వ పథకాల లబ్ధి అందాలి**
**-ఎరువుల అమ్మకాలు తప్పనిసరిగా ఏ పి వ్యవసాయ ఇన్‌పుట్ నిర్వహణ ద్వారానే జరగాలి**
**-అధికారులకు జేసీ మౌర్య భరద్వాజ్ ఆదేశాలు**

**పుట్టపర్తి, జూన్ 24మనం న్యూస్ :** జిల్లాలో సాగు చేస్తున్న ప్రతి అర్హ



రైతు వివరాలను త్వరితగతిన నమోదు చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు.బుధవారం గూగుల్ మీట్ ద్వారా వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో రైతుల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, ఒక్క అర్హ రైతు కూడా ప్రభుత్వ లబ్ధికి దూరం కాకుండా చూడాలని సూచించారు.జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతుల అవసరాలకు అనుగుణంగా రైతు సేవా కేంద్రాలు (ఆర్‌ఎస్‌కేలు), పీఏసీఎస్ కేంద్రాల్లో తగిన నిల్వలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎరువుల కొరత తలెత్తకుండా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఎరువుల అమ్మకాలన్నీ ఖచ్చితంగాఏ పి వ్యవసాయ ఇన్‌పుట్ నిర్వహణపోర్టల్ ద్వారానే నిర్వహించాలని స్పష్టం చేసిన ఆయన, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.సి. నారాయణ నాయక్, ఏడీఏలు, ఎంఏఓలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



## రూ.4.7 కోట్ల లాభాలతో అభివృద్ధి పథంలో గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్

**: చైర్మన్ అబ్దుల్ జిలాన్.**

**గుత్తి జూన్ 24 ( మనం న్యూస్ ):** గుత్తి ఆర్ఎస్ లోని గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నందు బుధవారం ద గుత్తి కోపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మన్ ఎస్. అబ్దుల్ జిలాన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఏడాది కంటే ఈ ఏడాది బ్యాంకు రూ. 4.7 కోట్ల లాభాల్లో ఉందన్నారు. బ్యాంకు ఖాతాదారుల వల్ల తమ బ్యాంకు అభివృద్ధి పథంలో ఉందన్నారు. అలాంటి బ్యాంకు పై కొందరు తప్పు దోవ పట్టిస్తున్నారని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ద గుత్తి కోపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పాలిసెట్ కౌన్సెలింగ్

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 24:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్య శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఏపీ పాలిసెట్-2026 ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు గురువారం నుంచి కౌన్సిలింగ్ ప్రక్రియ మొదలవుతుందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కృష్ణమూర్తి నాయుడు ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. ప్రతి సంవత్సరానికి భిన్నంగా ఈ సంవత్సరం విద్యార్థులు హెల్ప్ లైన్ సెంటర్ నకు హాజరుకాకుండా వారి యొక్క ధ్రువీకరణ పత్రాలన్నిటిని www.polycet.ap.gov.in వెబ్సైట్ నందు రిజిస్టర్ చేసుకొని ఆన్లైన్ వెరిఫికేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించిందని చెప్పారు. అభ్యర్థులు వారి యొక్క ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ ధృవీకరణ జరగని పక్షంలో వారు పాలిసెట్ సహాయ కేంద్రమైన స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల నందు సంప్రదించాలని తెలిపారు. ఈ నెల 25 నుండి జూలై 5వ తేదీ వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఉదయం 09:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు ఈ కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. కౌన్సెలింగ్ ప్రాసెసింగ్ ఫీజు




ఓసి, బిసిలకు రూ.700 లు, ఎస్సీ /ఎస్టీ లకు రూ. 250 లు చెల్లించాలని తెలిపారు. సహాయ కేంద్రాన్ని సంప్రదించదలచిన అభ్యర్థులు పాలిసెట్ హాల్ టికెట్, ర్యాంక్ కార్డ్, 10వ తరగతి మార్కుల మేమో, 4 నుండి 10వ తరగతి స్టడీ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్ , టీసీ ల ఒరిజినల్ , 2 సెట్ల జిరాక్స్ తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సహాయక కేంద్రం నందు వెబ్ ఆప్షన్లు ఉచితంగా నమోదు చేసుకోవచ్చన్నారు. కౌన్సిలింగ్ ప్రక్రియలో ఎటువంటి సందేహాలు ఉన్న కళాశాల నందు ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాన్ని సంప్రదించడం ద్వారా నివృత్తి చేసుకోవచ్చన్నారు.

## జాబ్ మేళాలో 22మంది ఎంపిక

**నార్పల జూన్ 24 మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయిమెంట్ మరియు సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాల, నార్పల లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా జాబ్ మేళా నిర్వహించటం జరిగింది. ఈ జాబ్ మేళాకి 10 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు.ఈ జాబ్ మేళాకు సుమారు 53మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా



అందులో 22 మంది ఎంపిక కావడం జరిగింది .ఈ యొక్క జాబ్ మేళ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. డేవిడ్ , జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, అలాగే స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఆది నారాయణ, సీడాప్ సిబ్బంది కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి దూసుకెళ్లిన ములకలేడు విద్యార్థుల ఇన్నోవేటివ్ ప్రాజెక్టులు

**- ఇన్‌స్పైర్ మానక్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు**
**- వరుసగా రెండు విద్యా సంవత్సరాల్లో రాష్ట్ర స్థాయి ఎంపిక**
**- విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం**

**సెట్టూరు , జూన్ 24: మనం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఇన్‌స్పైర్ మానక్ ప్రాజెక్టుల ఎంపికలో సెట్టూరు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ములకలేడు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. 2023-24 మరియు 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో సమర్పించిన ప్రాజెక్టుల ఫలితాలను ఎస్‌సీఈఆర్‌టీ విడుదల చేయగా, పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థుల ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎన్. స్నేహలత రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. అలాగే 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి జి. సచిన్ (9వ తరగతి), వి. కీర్తన (10వ తరగతి) రూపొందించిన ప్రాజెక్టులు కూడా రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాయి. విద్యార్థుల సృజనాత్మక



ఆలోచనలు, శాస్త్రీయ దృక్పథం, వినూత్న పరిశోధనా నైపుణ్యాలకు ఇది నిదర్శనమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారా నరసింహులు, సైన్స్ ఉపాధ్యాయులు బి. సూరిబాబు, బి. హిమబిందు, ఎం. గంగాధర్ తో పాటు ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబర్చి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## హుసేన్ హుస్సేన్ పీర్ల గొడుగుల గ్రామోత్సవం



**నార్పల జూన్ 24 మనం న్యూస్:** మండల కేంద్రంలోని నడిపి సావిడి పీర్లు బుధవారం రాత్రి ముల్లా సాబ్ ఇంటి నుండి గ్రామోత్సవంతో సావిడికి మేళతాళాలతో భక్తాదుల సమక్షంలో బయలుదేరాయి, షేక్షావలి, ఇమ్రాన్, షామీరు, హాజీ, గౌసు, విజయ్, ఇమ్ము, ఆఫ్రిద్, రసూల్ దాగ్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి ఆలయంలో విశేష పూజలు

**కుందుర్పి జూన్ 24: మనం న్యూస్ :** కుందుర్పిలో స్థానిక శ్రీ రామిరెడ్డి ఓవరు హెడ్ టాంక్ ప్రక్కన నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం హిందూ పురాణాల ప్రకారం అయ్యప్పస్వామిని శివుడు, విష్ణుమూర్తి మోహిని అవతారం కుమారుడిగా హరిహరసుతుడు అని పిలుస్తారు. ఆ స్వామికి భక్తి ధర్మం మహిషాసుర సంహారానికి ప్రసిద్ధి చెందిన గొప్ప మహిమాన్వితుడు అయప్ప స్వామి వారు.ఆ నూతన ఆలయంలో కొలువైన అయప్ప స్వామి విగ్రహంకు అర్చకుడు,ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిత్య విశేష పూజలు చేపట్టారు. భక్తులు భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠతో స్వామి వారి



ఆలయంను సందర్శించి పూజలు చేయించారు. అయ్యప్పను భక్తిశ్రద్దలతో నమ్మి కొలిచిన భక్తులకు కొరిన కొర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెదజల్లుతున్నాడు విశ్వం కలదు. ఈ ఆలయంలో శివుని పానిమట్టం శివలింగం పైన అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం భిన్నంగా ఉంది. హరి హరసుతుడు అయప్ప స్వామికి కుంకుమార్చన పుష్పలంకరణ చేశారు.స్వామి వారికి వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ విశేష పూజలు చేపట్టారు. స్వామి వారిని భక్తులు సందర్శించి తమను చల్లగా దీవించాలని అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నీటి ట్యాంకు పరిశుభ్రత

**నల్లచెరువు, జూన్ 24 మనం న్యూస్:** నల్లచెరువులోని వీవర్స్ కాలనీలో తాగునీటి సమస్యపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ నీటి ట్యాంకును శుభ్రం చేయించారు. ట్యాంకులో చాలా రోజులుగా పాచి పేరుకుపోవడంతో కలుషితమైన నీరు సరఫరా అవుతూ ఉండటంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కలుషిత నీటి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన వాటర్ హెడ్ ట్యాంకులో పేరుకుపోయిన పాచిని తొలగించి శుభ్రపరిచే పనులు చేపట్టించారు.ట్యాంకు పూర్తిగా శుద్ధి చేయడంతో ప్రస్తుతం స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు. ప్రజా సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్‌ను వీవర్స్ కాలనీ ప్రజలు అభినందించారు.



# మోసాలతో ఆక్రమదారులకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ అధికారులు!

**– 10 ఏళ్లుగా న్యాయం కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న రైతు ఉప్పర రామప్ప కుటుంబం**
**– అక్రమ దారుల నుండి మాకు ప్రాణ అని ఉంది**
**– కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు**



**కళ్యాణ్ దుర్గం ప్రతినిధి జూన్ 24 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా సెట్టూరు మండలం ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన ఉప్పర రామప్ప తమకు జరిగిన భూ అన్యాయంపై విలేకరుల సమావేశంలో వాపోయారు. వివరాలిలా ఉన్నాయి.. పూర్వీకుల ఆస్తి ప్రకారం ఉప్పర రామప్ప మాట్లాడుతూ మా తాత బావనసి రంగప్ప పెద్ద కుమారుడు హనుమంతప్ప భార్య కేశీచమ్మ పేరున ముచ్చర్లపల్లి గ్రామంలో ములకలేడు పొలం సర్వే నెంబర్లు 34, 47, 67లో మొత్తం 7 ఎకరాల భూమి పూర్వీకుల నుండి సంక్రమించింది ఈ భూమిని 2021 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన ఉప్పర రంగప్ప, మరికొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారు. ఈ భూమి కోసం మా కుటుంబం గత 10 సంవత్సరాలుగా అన్ని రెవెన్యూ రికార్డులు ఆధారాలతో MRO, RDO, కలెక్టర్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నాం. రెవెన్యూ అధికారులు రికార్డులు తారుమారు చేస్తూ, ఆక్రమదారులకు అనుకూలంగా తీర్మానాలు, రిపోర్టులు తయారు చేసి ఇచ్చారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం మేమే నిజమైన లబ్ధిదారులమైనా మాకు న్యాయం చేయడం లేదు. జిల్లా కలెక్టర్ కళ్యాణదుర్గం RDO సెట్టూరు MRO, మా ఫిర్యాదుపై కాలయాపన చేస్తూ న్యాయం చేయడం లేదన్నారు. మాకు ఆర్థిక స్తోమత లేదు చదువురాని అమాయకులం అందుకే అందరూ కలిసి మోసం చేస్తున్నారు ఆఫీసుల చుట్టూ కోర్టుల చుట్టూ పిచ్చివాళ్లలా తిరుగుతున్న. అనంతపురం జిల్లా కలెక్టర్ కు కళ్యాణదుర్గం RDO కు సెట్టూరు MROకు మా నమస్కారపూర్వక విజ్ఞప్తి చేస్తున్నాను. మాభూమి సర్వే నంబర్లు వివరాలు



1) సర్వే నెం. 34, 47, 67 ఎకరాల ములకలేడు పొలంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలి.
2) 1:10000 స్కేల్ మ్యాప్, RSR, A-రిజిస్టర్, అడంగల్ ప్రకారం నిజమైన లబ్ధిదారులం అయిన మాకు భూమిని అప్పగించాలి. 3) అక్రమంగా ఆక్రమించిన ఉప్పర రంగప్ప. ఇతరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 4) మాకు అన్యాయం చేసిన రికార్డులు తారుమారు చేసిన రెవెన్యూ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. 5) 10 ఏళ్లుగా మేము పడుతున్న మానసిక ఆర్థిక క్షోభకు న్యాయం చేయాలి. 6) మా భూమి ఆక్రమించుకున్నావాళ్ళ నుండి మాకు ప్రాణ అని ఉంది పోలీసులే రక్షించాలి.
ఒక రైతునమ్మినకుటుంబంగా మీరు మాకు న్యాయం చేస్తారని నమ్ముతున్నాం ప్రభుత్వంపై వ్యవస్థపై మాకు ఇంకా నమ్మకం ఉంది అని ఉప్పర రామప్ప ఆవేదన వ్యక్తం చేశాడు

# కేసుల పరిష్కారంలో చొరవ చూపాలి

**– అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు**

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 24:** కేసుల పరిష్కారంలో పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం అదనపు జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు జూలై 11 న జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో వీలైనంత ఎక్కువగా కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రాజీకాదగిన కేసులను గుర్తించి కక్షిదారులకు తగిన విధంగా అవగాహన కల్పించాలన్నారు. లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించాలన్నారు. న్యాయశాఖ పరంగా రాజీ అయ్యే కేసులకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం స్టేషన్ల వారీగా ప్రస్తుతం ఉన్న కేసులు, రాజీ కాదగిన కేసులు తదితర వివరాలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. జూలై 1వ తేదీ నుండి ఫ్రీ సిట్టింగ్ నిర్వహించడం జరుగుతుందని, పోలీసులు అప్పటినుండే కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో వన్ టౌన్, టూ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం లతోపాటు వివిధ స్టేషన్ల ఎస్సై, ఏఎస్సైలు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి అత్యవసర సమయంలో

# రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన సబీల్



**హిందూపురం (మనం న్యూస్) జూన్ 24:** అత్యవసర పరిస్థితిలో స్పందించి రక్తదానం చేసి ఓ మహిళ ప్రాణాలను కాపాడడంలో నికంపల్లి సబీల్ కీలక పాత్ర పోషించారు. అల్–ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూపురానికి చెందిన సాజిదా అనే మహిళకు అత్యవసర శస్త్రచికిత్స కోసం అవసరమైన ఓ పాజిటివ్ రక్తాన్ని సోమవారం అర్ధరాత్రి సమయంలో సమకూర్చారు. ట్రస్ట్ సభ్యుల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన నికంపల్లి సబీల్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన ఓ పాజిటివ్ దానం చేశారు. దీంతో సాజిదాకు సకాలంలో చికిత్స అందేలా సహకరించి ప్రాణదాతగా నిలిచారు. సబీల్ ఇప్పటివరకు ఆరు సార్లు స్వచ్ఛంద రక్తదానం చేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అల్–ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎండీఎస్ అమన్ మాట్లాడుతూ, అవసరమైన వారికి 24 గంటల పాటు సేవలు అందించేందుకు ట్రస్ట్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. సమాజంలో మరింత మంది యువత రక్తదానానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన సబీల్‌కు ట్రస్ట్ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన సేవా స్ఫూర్తిని అభినందించారు.

# టీడీపీ సీనియర్ నాయకుడు చన్నప్పకు ఘన నివాళి

**–కుటుంబానికి రూ.41,500 ఆర్థిక సహాయం అందజేత..పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా**

**గోరంట్ల, జూన్ 24మనం న్యూస్ :** గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చన్నప్ప గుండెపోటుతో మృతి చెందడంతో, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు చన్నప్ప కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి రూ.41,500 ఆర్థిక సహాయం అందజేసి, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, 6–మెన్ కమిటీ సభ్యులు నిమ్మల శ్రీధర్, రాష్ట్ర ఏపీఎన్జీవో మాజీ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, గోరంట్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, స్టోర్ డీలర్ నాగభూషణం, రోహిత్, జనసేన నాయకుడు వెంకటేష్, రాఘవేంద్రతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి నాయకులు జరిపింది విజయోత్సవ సభ కాదు రాష్ట్ర ప్రజల వంచన సభ ..



## వైసీపీ నాయకులు

**నార్పల జూన్ 24 మనం న్యూస్ :** మొన్నటి రోజు కూటమి ప్రభుత్వ నాయకులు నార్పల లో నిర్వహించింది విజయోత్సవ సభ కాదు రాష్ట్ర ప్రజల వంచన సభ అని వైసిపి నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి స్వగృహంలో వైసిపి నాయకులు పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ టిడిపి నాయకులు నిర్వహించింది విజయోత్సవ సభ నొ వంచన సభనొ వారికి వారే ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు రెండు సంవత్సరాల్లో హామీలన్నీ నెరవేర్చామని చెబుతున్న నాయకులకు సూపర్ సిక్స్ పూర్తిస్థాయిలో ఎక్కడ అమలయ్యాయో చెప్పాలన్నారు మహిళలకు నెలకు 1500 ఇస్తానన్న హామీ ఇంతవరకు అమలు కాలేదు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు, ఇచ్చారా ఇచ్చిన ఒకే ఒక నోటిఫికేషన్ డీఎస్సీలో అవకతవకలు జరిగాయని నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని. నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఇచ్చారా. 50 సంవత్సరాలకే ఇస్తామన్న పెన్షన్ ఇచ్చారా మహిళలకు ఇస్తానన్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ఇవ్వలేదని గ్రామీణ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్వీర్యం చేసిందని రైతులకు అన్నీ చేశాము అని చెప్తున్న ఈ నాయకులకు శింగనమల నియోజకవర్గ0 లోనే ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలియదా ఆత్మహత్య చేసుకున్న రైతులకు ఇంతవరకు ప్రభుత్వం ఎటువంటి సహాయమూ చేయలేదని వీటన్నింటిని విస్మరించి విజయోత్సవ సభలు ఎలా జరుపుకుంటారు .రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. ఈ ప్రభుత్వంలో ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని పింఛన్ పెంచాము తామే పింఛన్ ఇస్తున్నము గతంలో ఏ ప్రభుత్వం పింఛన్ పంపిణీ చేయలేదన్న విధంగా ప్రతినెల ఫోటోలకు ఫోజులు ఇస్తున్న నాయకులకు రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదు అన్న విషయం తెలియదా మూడు పార్టీలు కలిసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తు విజయోత్సవ సభలు కాదు. వంచన సభలు నిర్వహించాలని అన్నారు అధికారిక కార్యక్రమం లో ప్రభుత్వ డబ్బులు వృధా చేస్తూ ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు అని. నియోజకవర్గంలో నిజంగానే మీరు చెప్పే విధంగా అభివృద్ధి జరిగి ఉంటే నిన్నటి రోజు జరిగిన విజయోత్సవ సభలో మీ మిత్రులు, బీజేపీ, జనసేన నాయకులు ఎందుకు రాలేదంటూ ప్రశ్నించారు కుల్లాయ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం కూడా మరచి భక్తులను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరించడం ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులకు సమంజసమా అన్నారు వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగలేదనే కూటమి నాయకులకు వైసీపీ అభివృద్ధి కనిపించడం లేదా. నార్పల అనంతపురం డబుల్ రోడ్డు పూర్తి అయింది వైసీపీ హయాంలోనేనని మీరు ర్యాలీగా వచ్చిన నార్పల కూత లేరు బ్రిడ్జి నిర్మాణం జరిగింది. వైసీపీ ప్రభుత్వం లోనే అని అన్నారు మండలంలో అధికారికంగా 4 మద్యం దుకాణాలు ఉంటే 200 పైగా బెల్టు దుకాణాలు ఉన్నాయి అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందంటే మద్యం మట్టిలోనేనని అన్నారు ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి,ఎంపీపీ నాగేశ్వరరావు కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్, శ్రీరాములు, శివయ్య, బాలనాగి బయ్యన్న, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, భాస్కర్ నాయుడు, మోహన్, ప్రభుదాస్, యూత్ నాయకులు సోహెల్, సాయి, హరినాథ్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.